పత్రికాప్రకటన                                        కాకినాడ డిసెంబరు 09, 2019.

స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారం చేయాలని జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ, జెసి-2జి.రాజకుమారి, జెడ్.పి సిఇఒ ఎమ్.జ్యోతి, బిసి కార్పోరేషన్ ఇడి ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మిలు 860 మంది అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి, వాటిని సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేసారు. ఈ సందర్భంగా జాయింట్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ ఫిర్యాదులు గడువు లోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ స్పందనలో రెవెన్యూ-650, సివిల్ సప్లయి-16, హౌసింగ్- 5, ప్రజాసాధికార సర్వే- 125, ఆధార్- 35, రూరల్ పింఛన్లు-25, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్- 80 అర్జీలు ప్రజల నుండి వచ్చాయి. ఇళ్లు, ఇళ్లస్థలాలు కావాలని పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కుటుంబ, భూమి తగాదాలు పరిష్కరించాలని, ఉద్యోగ, ఉపాధి, రుణాలు కల్పించాలని అర్జీలు రాగా వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖలకు అందజేసారు.

తాళ్లరేవు మండలం జి.వేమవరం గ్రామ నివాసి అయిన వాసంశెట్టి అనంతలక్ష్మికి చెందిన సొంత భూమి సర్వే నెం 54/7 లో ఉన్న ఆమె గృహానికి కరెంటు నిమిత్తం సొంత ఖర్చులతో స్థంభం వేయించగా ప్రస్తుతం ఆమె గృహానికి అడ్డంగా వేరే వాళ్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చియున్నారని తాళ్లరేవు జెఇ కి ఈ విషయంపై ఎన్నిసార్లు తెలియచేసిన పట్టించుకోలేదని జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశకు ఫిర్యాదు చేయగా ఈ సమస్యను పరిష్కారించవలసిందిగా ఎస్.ఇ ట్రాన్స్కోను ఆదేశించారు. కె.వీరాస్వామి డోర్ నెం.2-44-28 భాస్కర్ నగర్ కాకినాడ నివాసి కాకినాడ నగరపాలక శాఖ గ్రామ/ వార్డు సచివాలయాల నిర్వహణ కొరకు తన యొక్క భవనం అద్దె నిమిత్తం 2019 అక్టోబరు నెలలో మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది తీసుకోగా 2019 నవంబరు 1వ తేదీ నుండి అద్దె చెల్లిస్తామని తన నుండి అంగీకార పత్రం తీసుకుని 2నెలలు గడుస్తున్న నాకు అద్దె అగ్రిమెంట్ ఇప్పటికి ఇవ్వలేదని జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశకు ఫిర్యాదు చేయగా కాకినాడ మున్సిపల్ కమీషనర్ను పరిష్కరించాలని జెసి ఆదేశించారు.

అదే విధంగా పి.గన్నవరం మండలం కుందాలపల్లి గ్రామ నివాసి అయిన కాసర నాగేశ్వరరావు తమ గ్రామంలో ఉపాధి హామీ పథక ఫీల్డ్ అసిస్టెంట్ 13-11-19న 12వ విడత జరిగిన సామాజిక తనిఖీలో చాలా అక్రమాలు, అవినీటి బయట పడగా దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని తిరిగి ఆ వ్యక్తినే కొనసాగిస్తున్నారని జాయింట్ కలక్టర్కు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి పరిష్కారించాలని పిడి డ్వామా ను ఆదేశించారు. ఎటపాక మండలం కాపవరం గ్రామ నివాసి గంజి వెంకట నరసయ్య తనకున్న భూమి 1బి ఆన్ లైన్ అవ్వని కారణంగా రైతు భరోసా రాలేదని జాయింట్ కలక్టర్కు ఫిర్యాదు చేయగా ఈ సమస్యను పరిశీలించి పరిష్కారించాలని ఆర్డిఓ ఎటపాకను జెసి ఆదేశించారు. ఎటపాక మండలం బొజ్జగుప్ప గ్రామ నివాసి అయిన వి.సమక్క గత సచివాలయం ఎఎన్ఎమ్ పరీక్షలో 45మార్కులు వచ్చిన ఎస్.టి వారికి ఉద్యోగం ఇవ్వగా 55.75 మార్కులు వచ్చిన ఆమెకు ఉద్యోగం రాలేదని జెడ్.పి సిఇఓకి అర్జీని అందజేయగా పరిశీలించి పరిష్కరించాలని డిఎమ్ అండ్ హెచ్ఓను సూచించారు. అనపర్తి మండలం కుతుకులూరుకు చెందిన పులగం.సూర్యనారాయణరెడ్డి వారి గ్రామంలో శ్మాసనస్థలం సర్వే నెం.18/8లో 0.085 సెంట్లు భూమిలో కొంత మేర నల్లమిల్లి తాతారెడ్డి ఆక్రమించి ప్రహారిగోడ నిర్మించారని దీనివలన ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని జెసికి ఫిర్యాదు చేయగా అనపర్తి తాహసిల్దారును విచారణ జరిపి పరిష్కరించాలని జెసి లక్ష్మీశ ఆదేశించారు. దేవిపట్నం మండలం పి.గొందూరు గ్రామ నిర్మాసితులు కలుం.నర్సయ్యమ్మ, తుర్రం.బుల్లియ్యమ్మ, తదితరులు కొండపోడులో జీడిమామిడి సాగు చేస్తూ ఫలసాయం పొందుతున్నందున ప్రభుత్వం వారు పట్టాలు మంజూరు చేసియున్నారని సదరు భూములు పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురిఅవుతున్నాయని, వాటికి పరిహారం ఏమి ఇవ్వలేదని జెసికి ఫిర్యాదు చేయగా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని జెసి లక్ష్మీశ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)